క్లుప్తంగా

ఆత్మకూరు నూతన కమిషనర్‌గా ఫజుల్లులాహ్‌


ఫజుల్లులాహ్‌

ఆత్మకూరు: ఆత్మకూరు నూతన మున్సిపల్‌ కమిషనర్‌గా షేక్‌ ఫజుల్లులాహ్‌ను బదిలీ చేస్తూ రాష్ట్ర మున్సిపల్‌ చీఫ్‌ కమిషనర్‌ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు మున్సిపల్‌ కమిషనర్‌గా పనిచేస్తున్న బల్లి నాగేశ్వరరావును నెల్లూరు మున్సిపల్‌ నగర పాలక సంస్థ సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రకాశం జిల్లా చీమకుర్తి మున్సిపల్‌ కమిషనర్‌గా పనిచేస్తున్న షేక్‌ ఫజుల్లులాహ్‌ను బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



మర్రిపాడు: మండలంలోని నందవరం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సీహెచ్‌ శ్రీనివాసులు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు గాలిబోయిన రామ్మోహన్‌, ఒంటెద్దు కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్‌ ఖాదర్‌బాషా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మప్రచార వారోత్సవాలు



దుత్తలూరు: మండలంలోని తెడ్డుపాడులో శుక్రవారం ధర్మ ప్రచార వారోత్సవాలు నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద అష్టోత్తర పూజ, కుంకుమార్చన, వెంగమాంబ అమ్మవారి కల్యాణోత్సవం జరిగింది. గ్రామస్తుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం తెడ్డుపాడులో మేళతాళాల నడుమ ధర్మప్రచార రథోత్సవం నిర్వహించారు. ఆలయ ఈఓ ఉషశ్రీ, ఉపప్రధాన అర్చకులు బెల్లంకొండ పెదభద్రయ్య, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



ఉదయగిరి: పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎంపీడీఓ డీ.ఈశ్వరమ్మ, కొట్టాలపల్లె మాజీ సొసైటీ అధ్యక్షుడు మూలె వినయ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జీ.ఓబుల్‌రెడ్డి భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారు పోలీస్‌స్టేషన్‌ ఎదుట రూ.3 లక్షలతో నిర్మించే సైడు కాలువ నిర్మాణానికి, అన్నపూర్ణ నగర్‌లో రూ.5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి, రూ.1.50 లక్షలతో చేపట్టే పంచాయతీ బస్టాండ్‌ సెంటర్‌లోని షెల్టరు ఆధునికీకరణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఉప సర్పంచ్‌ ముర్తాజా హుస్సేన్‌, ఎంపీటీసీ జీ.తిరుపతి, మాజీ సర్పంచ్‌లు మూలె సుబ్బారెడ్డి, అక్కుల్‌రెడ్డి, నాయకులు గడియాల్చి ఎస్దానీ, యు.శ్రీనివాసులు, షంషీర్‌, జీ.శ్రీనివాసులురెడ్డి, డి.చెన్నయ్య, ఇ.రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు యూనిఫాం అందజేత



ఆత్మకూరు: పట్టణానికి చెందిన డాక్టర్‌ వింజం దొరసానమ్మ మెమోరియల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నేత డాక్టర్‌ జే ప్రణీత్‌ 50 మందికి పైగా పోలీసులకు యూనిఫాం పంపిణీ చేశారు. శుక్రవారం సీఐ జీ.వేణు, ఎస్సై సాయిప్రసాద్‌తో కలిసి యూనిఫాంను అందజేశారు. డాక్టర్‌ ప్రణీత్‌ మాట్లాడుతూ ట్రస్ట్‌ తరఫున ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, నిరంతరం ప్రజల రక్షణకై పాటుపడుతున్న పోలీసులకు యూనిఫాం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

13 మద్యం బాటిళ్ల పట్టివేత

అనుమసముద్రంపేట: మండలంలోని హసనాపురం సెంటర్‌లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారంతో పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. మద్యం విక్రేత నుంచి 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన బిల్లుపాటి అంకమ్మ అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు నిర్వహించారు. ఆమె వద్ద 13 మద్యం బాటిళ్లు ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకుని, ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రజాస్వామ్య పాలనకు జగనన్న ప్రభుత్వం గీటురాయి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి
- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే


కావలి: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ నాయకుల చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: దేశ స్వాతంత్య్రం తర్వాత మన పరిపాలనకు రాజ్యాంగం రూపొందించి అమలు చేసిన రోజును గణతంత్ర దినోత్సవంగా ఏటా జరుపుకుంటున్నామని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలన అటువంటి రాజ్యాంగానికి అనుగుణంగా సాగుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కావలి నియోజకవర్గ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే నిర్వహించారు. తొలుత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్‌ అంబేడ్కర్‌ చిత్ర పటాలకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర ఉండాలన్నారు. ఐక్యమత్యంగా అభివృద్ధి కోసం అంతా పని చేయాలన్నారు. కరోనా వంటి ఒడిదొడుకులు ఎదురైనా.. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సహకారంతో సమస్యలు అధిగమించేందుకు కృషి చేశారన్నారు. జగనన్న ప్రభుత్వం అంకిత భావంతో ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తోందన్నారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా రాజకీయ వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే చేర్చుతున్నారని తెలిపారు. నాడు–నేడుతో స్కూళ్ల రూపురేఖలే మారిపోయాయని, గ్రామ, వార్డు సచివాలయాలు నేరుగా ప్రజలకు సమర్థ వంతమైన సేవలు అందిస్తున్నారని చెప్పారు. కావలి నియోజకవర్గంలో అనూహ్యమైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మరో మూడు నెలల్లో వాటి ప్రజల జీవన రేఖలు మార్చుతాయని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు.

వాడవాడల గణతంత్ర వేడుకలు

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఆయాశాఖల కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల్లో సాధించిన అభివృద్ధిపై నివేదించారు.


ఆత్మకూరు: మున్సిపల్‌ కార్యాలయంలో జెండా ఎగురవేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు


దుత్తలూరు: జాతీయజెండా ఎగురవేస్తున్న ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

సమతూకంగా సంక్షేమం, అభివృద్ధి


కావలి: ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వందన స్వీకారం చేస్తున్న ఆర్డీఓ శీనానాయక్‌, పక్కన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- రిపబ్లిక్‌డే వేడుకల్లో కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్‌

కావలి: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో కలెక్టర్‌ ఎం.హరినారాయణన్‌ పర్యవేక్షణలో సంక్షేమం, అభివృద్ధి పనులు సమతూకంగా అమలు జరుగుతున్నాయని కావలి ఆర్డీఓ వీకే శీనానాయక్‌ చెప్పారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రసంగించారు. కావలి డివిజన్‌లోని 10 మండలాల్లో 98 జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించి ప్రజలకు 1,49,280 ధ్రువీకరణ ఉచితంగా జారీ చేసినట్లు చెప్పారు. డివిజన్‌లోని 153 రెవెన్యూ గ్రామాలు ఉండగా, ఇప్పటి వరకు 78 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం కింద రీసర్వే చేసినట్లు వెల్లడించారు. 20 ఏళ్ల అనుభవంలో ఉన్న 19,630.68 ఎకరాల అసైన్‌మెంట్‌ భూములపై తొలి విడతలో పూర్తి హక్కులు కల్పించినట్లు చెప్పారు. డివిజన్‌లోని 605.08 ఎకరాల భూమిని మొదటి విడతలో 471 మందికి డీ ఫారం పట్టాలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. రెండో విడతలో 3,393.93 ఎకరాల భూమిని 3,228 మందికి డీ ఫారం పట్టాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డివిజన్‌లో 925.34 ఎకరాల్లో 245 జగనన్న లే అవుట్లు సిద్ధం చేసి వాటిలో 19,850 మందికి పక్కాగృహాలు మంజూరు చేసినట్లు చెప్పారు. కావలి– దుత్తలూరు, సీతారామపురం –దుత్తలూరు జాతీయ రహదారి అభివృద్ధి కోసం అవసరమైన భూమి సేకరించడానికి రూ.11.83 కోట్లు రైతులకు అందజేసి భూమిని జాతీయ రహదారుల సంస్థలకు అప్పగించినట్లు తెలిపారు. డివిజన్‌లో 11,076 ఎకరాలకు సంబంధించిన 7,337 సర్వే నంబర్లను చుక్కల భూముల జాబితా నుంచి తొలగించినట్లు చెప్పారు. మిగిలిన 3,123 ఎకరాలకు సంబంధించిన చుక్కల భూముల జాబితా నుంచి తొలగించి పట్టా భూములుగా క్రమబద్ధీకరణ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


సంగం: తహసీల్దారు కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, సిబ్బంది


సంగం: జెండా ఆవిష్కరిన్న సీఐ రవినాయక్‌



ఉదయగిరి: కోర్టులో జాతీయజెండాకు వందనం చేస్తున్న న్యాయమూర్తి అంజయ్య


కలిగిరి: తహసీల్దార్‌ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు


కొండాపురం: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్‌ బ్రహ్మయ్య


మర్రిపాడు : జెండా ఆవిష్కరణ చేస్తున్న పోలీసులు


కావలి: ఆర్‌ఎస్సార్‌ పాఠశాలలో విద్యార్థుల వేషధారణ


అల్లూరు: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నాయకులు, అధికారులు


చేజర్ల: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఏఓ విజయలలిత


ఆత్మకూరు రూరల్‌: ఎంపీడీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న అధికారులు


సోమశిల: అనంతసాగరం పోలీస్‌స్టేషన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు


ఏఎస్‌పేట: తహసీల్దారు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దారు లక్ష్మీనరసింహ


జలదంకి: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న అధికారులు


ఆత్మకూరు: ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ట్రైనీ కలెక్టర్‌ సంజనా సిన్హా

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

- జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి
- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి


వింజమూరులో గడప గడపలో బుక్‌లెట్‌ అందజేస్తున్న రాజారెడ్డి

వింజమూరు(ఉదయగిరి): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీ నేత చంద్రబాబు నాయుడు ప్రజలను మరోసారి మోసం చేసేందుకు మోసపు మాటలతో గారడీ చేస్తున్నారని, ఆయన మాటలు నమ్మొద్దన్నారు. ఇప్పటికే ముడు సార్లు సీఎంగా చేసి ప్రతి దఫా మోసం చేసిన చరిత్ర చంద్రబాబుదన్నారు. సీఎం జగన్నన్నకు ఐదేళ్ల అవకాశం ఇచ్చినా.. ఇందులో రెండేళ్లు కరోనాతో ఆర్థిక కష్టాలు ఎదురైనా.. ఐదేళ్లు సంక్షేమాన్ని ఆపలేదన్నారు. మిగిలిన మూడేళ్లలోనే అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించారని గుర్తు చేశారు. వింజమూరులోని 5వ సచివాయలంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమాభివృద్ధి, ఈ ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధికి తేడా గమనించాలని కోరారు. బాబు అధికారం కోసం ఎన్ని అబద్ధాలైనా ఆడుతారని, అధికారం వచ్చిన తర్వాత ఎలా వ్యవహరిస్తాడో అందరికీ తెలిసిందన్నారు. 2014లో ఎన్నో వాగ్దానాలు చేసి, వాటిలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. జగనన్న 2019లో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 99 శాతం హామీలు నెరవేర్చారన్నారు. టీడీపీ, జనసేన, కాంగ్రెస్‌ వామపక్షాలు అన్నీ కలిసి జగనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నాయని, ఆయన ప్రజలను మాత్రమే నమ్ముకుని రాజకీయం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలు ఆంధ్రప్రదేశ్‌తో పేద కుటుంబాలు, పేదల విద్యా భవిష్యత్‌పై ఆధారపడి ఉన్నాయన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. ఈ 57 నెలలో ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధిని వివరించే కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి రాజారెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రేవునూరి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, సెంట్రల్‌ బ్యాంక్‌ డైరెక్టర్‌ మద్దూరి బాబు, సర్పంచ్‌ సుజన, ఎంపీటీసీ భవానీ, ఇతర నేతలు ఎం.విజయరెడ్డి, చిన్నికృష్ణ, ఏ నరసింహారెడ్డి, బయ్యపురెడ్డి విజయరెడ్డి, సుధాకర్‌రెడ్డి, భోజనపు గోపీ, గణపం రమేష్‌, ఎం.బాలకృష్ణ కాలేషా, సంజీవరెడ్డి, సూరా వినోద్‌, కర్నాటి రామిరెడ్డి ఈఓ శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి రమాదేవి తదితరులు ఉన్నారు.

రహదారి భద్రత మాసోత్సవాలు



కావలి: ముసునూరు సమీపంలోని సింహపురి ఎక్స్‌ప్రెస్‌ వే టోల్‌ప్లాజా వద్ద రహదారి భద్రత మాసోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. టోల్‌ప్లాజా మేనేజర్‌ గణేష్‌ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ప్రయాణికులకు, వాహనచోదకులకు అవగాహన కలిగించారు. అతివేగంగా కారణంగా జరిగే ప్రమాదాలు, ఓవర్‌ టేక్‌ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మలుపులు, రోడ్‌ క్రాసింగ్‌లు, తరచూ ప్రమాదాలు జరిగే బ్లాక్‌ స్పాట్‌ల వద్ద అప్రమత్తతపై అవగాహన కలిగించారు. ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్‌ ధరించాలని సూచించారు. లారీ డ్రైవర్లకు సేఫ్టీ కోన్‌లు, కరపత్రాలు పంపిణీ చేశారు. టోల్‌ ప్లాజా సిబ్బంది, రహదారి భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌ ప్రక్రియపై అవగాహన


రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పిస్తున్న కృష్ణ చైతన్య

ఉదయగిరి: ఉదయగిరి సబ్‌ రిజిస్ట్రార్‌ కార్యాలయ పరిధిలోని రెవెన్యూ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శుక్రవారం రిజిస్ట్రేషన్‌ చేసే విధానంపై కార్యాలయ సీనియర్‌ సహాయకుడు కృష్ణచైతన్య అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా ఇళ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహాలను సచివాలయాల్లో సిబ్బంది రిజిస్ట్రేషన్‌ చేస్తారన్నారు. కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు రిజిస్ట్రేషన్‌ చేసే విధానంపై సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్‌ సమయంలో కచ్చితమైన వివరాలను నమోదు చేయాలన్నారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి, వరికుంటపాడు, దుత్తలూరు, సీతారామపురం, మర్రిపాడు మండలాల కార్యదర్శులు, డీఏలు పాల్గొన్నారు.

సేవకు సత్కారం


అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు డాక్టర్‌ మున్నెళి శివశంకరయ్య

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా అధికారులు వివిధ శాఖల్లో ప్రతిభ చూపిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. నెల్లూరులో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్‌ హరినారాయణన్‌ వారిని ప్రశంసా పత్రాలతో సత్కరించారు. మరికొందరు తమ శాఖల ఉన్నతాధికారుల నుంచి ఉత్తమ సేవా పత్రాలు అందుకున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్‌


కే రవీంద్రబాబు ఆత్మకూరు అటవీశాఖ


సత్యప్రసాద్‌, ఈఈ, సోమశిల ప్రాజెక్ట్‌


ఉదయగిరి సీడీపీఓ లావణ్య


గీతా, డీటీ, కావలి


శ్రీనివాసులరెడ్డి, తహసీల్దారు, ఉదయగిరి


పీ విజయ్‌కుమార్‌, డీటీ, చేజర్ల


రాజానాయుడు, ఆర్‌ఐ, సంగం


శశికళాధర శర్మ, టైపిస్ట్‌, అనంతసాగరం


జలదంకి ఎస్సై ఆదిలక్ష్మి


ఏ మధుసూదన్‌రావు, ఎంపీడీఓ, అనంతసాగరం


కలిగిరి వైద్యాధికారిణి గీతారెడ్డి


వరికుంటపాడు సీహెచ్‌ఓ రాజశేఖరరాజు


దుత్తలూరు కానిస్టేబుల్‌ ప్రవీణ్‌విజయ్‌

ఉదయగిరి ఆరోగ్యమిత్ర హరిప్రసాద్‌

బ్రహ్మయ్య, డీటీ, జలదంకి

బెదిరించిన ముగ్గురిపై కేసు నమోదు

సంగం: సంగంలో ఏర్పాటు చేసిన లేఅవుట్‌ మేనేజర్‌ ద్వారకంపాటి చిరంజీవిని అక్రమంగా లేఅవుట్‌ ఏర్పాటు చేస్తున్నారని రూ.లక్షలు ఇవ్వాలని బెదిరించిన ఘటనపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఎస్సై నాగార్జునరెడ్డి కథనం మేరకు.. సంగం గురుకుల కళాశాల సమీపంలో జగదీశ్వరరావు, కిషోర్‌రెడ్డి ప్రభుత్వ భూమి కొనుగోలు చేసి లేఅవుట్‌ ఏర్పాటు చేస్తున్నారు. ఆ లేఅవుట్‌ వద్ద ద్వారకంపాటి చిరంజీవి మేనేజర్‌గా ఉన్నారు. ఈ క్రమంలో సంగం గ్రామానికి చెందిన రౌడీషీటర్‌ గుమ్మళ్లపాటి మస్తానయ్య, మాజీ రౌడీషీటర్‌ ప్రసాద్‌, పిట్టు రేణుకారెడ్డి రూ.40 లక్షలు, రూ. 50 లక్షలు ఇవ్వాలని బెదిరించారు. లేదంటే లోకాయుక్త, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేస్తామని బెదిరించారు. దీంతో బాధితుడు చిరంజీవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై నాగార్జున్‌రెడ్డి విచారణ చేసి ముగ్గురిపై కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు మండల సమావేశం

ఉదయగిరి (వింజమూరు): స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో శనివారం ఉదయం 10.30 గంటలకు మండల సమావేశం జరుగుతుందని ఎంపీడీఓ సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు నివేదికలతో హాజరు కావాలని ఆయన కోరారు.